# గురుకుల విద్యార్థి మృతి బాధాకరం

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



హుస్నాబాద్, జనత న్యూస్:హుస్నాబాద్ మండలం జిల్లెల్లగడ్డలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సోమవారం సందర్శించారు. ఈ నెల 7వ తేదీన పాఠశాలలో అనుమానాస్పదంగా మృతి చెందిన విద్యార్థి వివేక్ ఘటనపై ఆయన ఉపాధ్యాయులు, విద్యార్థుల నుండి వివరాలు సేకరించారు.హాస్టల్ వంటగదిని పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడిన బక్కి వెంకటయ్య...విద్యార్థి వివేక్ మృతి అత్యంత బాధాకరం. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీ, కలెక్టర్‌లకు ఆదేశించాం అని తెలిపారు.కలెక్టర్ విద్యార్థి మృతి విచారణకు ఎంక్వైరీ ఆఫీసర్‌గా ఈడిఎస్సీ కార్పొరేషన్ అధికారి విజయ్ భాస్కర్‌ను నియమించినట్లు ఆయన చెప్పారు. హుస్నాబాద్ ఏసీపీ నివేదిక, పోస్టుమార్టం రిపోర్ట్, అలాగే విచారణాధికారి విజయ్ భాస్కర్ సమర్పించే నివేదికల ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఇప్పటికే 12 మంది సహ విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడిని విచారణకు హాజరు పరచి వివరాలు సేకరించాం. విద్యార్థి మృతి వెనుక ఉన్న కారణాలను సమగ్రంగా విచారించి, దోషులపై కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జాతీయ మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు, రాష్ట్ర సాంస్కృతిక చైర్మన్ ఎలుక దేవయ్య, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఆరె. కిశోర్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు, మీడియా సెల్ ఇన్‌ఛార్జ్ జాల శ్రీనివాస్, అక్కన్నపేట మండల నాయకులు గిరిమల్ల గిరి ప్రసాద్, మాషం కొమురయ్య, సుంకే రమేష్, గుమ్మడి సాయి శ్రీరామ్ తదితరులు పాల్గొన్ని, విద్యార్థి మృతికి బాధ్యులైన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ను కోరారు.



# గంజాయి రహిత సమాజం కోసం కృషిచేయ్యాలి

### హుస్నాబాద్ ఏసీపీ సదానందం

### గంజాయిపై ఆటో డ్రైవర్లకు అవగాహన



హుస్నాబాద్,జనత న్యూస్: బాధ్యత గల పౌరులందరూ గంజాయి రహిత సమాజం కోసం కృషి చేయాలని హుస్నాబాద్ ఏసీపీ సౌదారపు సదానందం పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని ఆటో డ్రైవర్లకు అక్రమ గంజాయి వ్యాపారంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... కొంతమంది గంజాయి సరఫరాదారులు ఆటోల ద్వారా ప్రయాణాలు సాగించే అవకాశముందని, అనుమానాస్పదంగా లేదా టెన్షన్‌లో ఉన్న వ్యక్తులు తారసపడితే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించాలని సూచించారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాల వ్యాపారాన్ని అరికట్టేందుకు పోలీసులు పటిష్ఠమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. జిల్లా మొత్తాన్ని గంజాయి రహితంగా మార్చే లక్ష్యంతో ప్రతి పౌరుడు తన వంతు సహకారం అందించాలని ఆయన కోరారు.

# హుస్నాబాద్‌లో రైతు బజార్ ప్రారంభం

హుస్నాబాద్,జనత న్యూస్:హుస్నాబాద్ పట్టణంలోని శివాజీ నగర్‌లో రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన రైతు బజార్‌ను సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు తమ పంట ఉత్పత్తులను మధ్యవర్తులు లేకుండా నేరుగా విక్రయించగలరని, దీంతో వారికి తగిన లాభం దక్కుతుందని తెలిపారు. రైతు బజార్ ద్వారా వినియోగదారులు కూడా న్యాయమైన ధరలకు నాణ్యమైన కూరగాయలు పొందగలరని పేర్కొన్నారు.నేటి నుంచి వ్యాపారస్తులకు రైతు బజార్ అందుబాటులోకి రావడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. ఇకముందు అన్ని కొనుగోళ్లు, అమ్మకాలు రైతు బజార్‌లోనే జరపాలని వ్యాపారులను ప్రజాప్రతినిధులు సూచించారు. పట్టణ ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని తాజా ఉత్పత్తులు పొందాలని గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వైస్ చైర్మన్ బంక చందు, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ కో%-%ఆప్షన్ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ కు అత్యుత్తమ సీబీఎస్సీ పాఠశాల అవార్డ్

కరీంనగర్,జనతా న్యూస్ : లితెలంగాణ రాష్ట్ర విద్యా రంగంలో అల్ఫోర్స్ విద్యాసంస్థలు చేస్తున్న కృషి ని గుర్తించి హైదరాబాద్ లోని గ్లోబల్ ట్రైంఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాలకు అత్యుత్తమ సీబీఎస్ఈ పాఠశాల అవార్డు రావడం పట్ల ఆ విద్యాసంస్థల చైర్మన్ డా.నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. విద్యాసంస్థల్లో విద్యా మరియు క్రీడల పట్ల అవలంబిస్తున్నటువంటి విధివిధానాలకు ఆకర్షితులై జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆల్ఫోర్స్ కు పురస్కారాలు వస్తున్నాయని ఆయన అన్నారు. అందులో భాగంగానే నిన్న హైదరాబాద్లో గ్లోబల్ ట్రైంఫ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఇండియా కంక్లేవ్ సమావేశంలో రాజకీయ ప్రముఖులు సముద్రాల వేణుగోపాల చారి %డ% సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా బెస్ట్ సీబీఎస్ఈ పాఠశాల అవార్డును స్వీకరించడం జరిగిందన్నారు. ఈ అవార్డు రావడానికి అహర్నిశలు కృషి చేస్తున్న సిబ్బందికి మరియు చేయూతనందిస్తున్నటువంటి తల్లిదండ్రులకు అంకితమిస్తున్నట్లు వారు చెప్పారు. అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ బాధ్యతను పెంపొందించినదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, వివిధ విద్యా సంస్థల యజమాన్యాలు, యువజన, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు




# బేసిక్ కంప్యూటర్ స్కిల్స్ సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం

### ఉద్యోగావకాశాల దిశగా అడుగులు




హుస్నాబాద్,జనత న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్‌లో బేసిక్ కంప్యూటర్ స్కిల్స్‌పై సర్టిఫికెట్ కోర్సు సోమవారం ఘనంగా ప్రారంభమైంది. కామర్స్ విభాగం అలాగే కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగాల సంయుక్తంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, కోర్సు డైరెక్టర్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ...రెండు నెలలపాటు కొనసాగే ఈ కోర్సులో విద్యార్థులు ప్రాథమిక కంప్యూటర్ నైపుణ్యాలు నేర్చుకోగలరన్నారు.దినికి రూ.300 చెల్లించి విద్యార్థులు చేరవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ , మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ విశ్వనాథ్ ప్రత్యేక అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ...ప్రస్తుత కాలంలో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి విద్యార్థికి అవసరమన్నారు. ఈ కోర్సును సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఉద్యోగ అవకాశాలు మెరుగుపర్చుకోవచ్చని సూచించారు.కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ వొడ్నాల చంద్రమౌళి మాట్లాడుతూ.. ఈ కోర్సులో ఎమ్మెస్ వర్డ్, ఎమ్మెస్ ఎక్సెల్, ఎమ్మెస్ పవర్ పాయింట్, రెస్యూమ్ పర్ఫెక్షన్ వంటి అంశాలను విద్యార్థులకు బోధించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఇసుక నిల్వల కోసం గల్లి గల్లి గాలింపు



జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని తోటపల్లి గ్రామంలో సోమవారం బెజ్జంకి ఎస్సై బి. సౌజన్య పోలీస్ సిబ్బందితో కలిసి అక్రమ ఇసుక నిలువల కోసం ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇసుక అక్రమ రవాణా దారులకు హెచ్చరికలు జారీ చేశారు. అక్రమ ఇసుక నిలువ చేసిన, రవాణా చేసిన అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడంతోపాటు, వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ శంకర్రావు, కానిస్టేబుల్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తులు వితరణ



జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని గుండారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు కోరుకొప్పుల సంపత్ గౌడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 25 వేల రూపాయల విలువ గల ఏకరూప దుస్తులను సోమవారం పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమం చేపట్టిన సంపత్ గౌడ్ ను గ్రామస్తులు అభినందించారు.

# నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని కొరకు అవకాశం ఇవ్వండి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కంకణాల అనిల్ కుమార్




కరీంనగర్,జనతా న్యూస్ : కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కంకణాల అనిల్ కుమార్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని కొరకు సోమవారం దరఖాస్తు చేశారు. గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా సేవలందించినతనకు అందరి నాయకులతో మరియు కార్యకర్తలతో సమన్వయంతో మెదులుతూ అందరి మనల్ని పొందుతయున్నానని ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ నిర్వహించినటువంటి కార్యక్రమంలో భాగస్వామిగా పాల్గొని విజయవంతం చేసానని అనిల్ తెలిపారు. ఒక ఆర్యవైశ్యునిగా ఒక సమాజ సేవకుడిగా ప్రస్తుత జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న నన్ను గౌరవనీయులు బీసీ సంక్షేమ శాఖ మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి ఆశీస్సులు ఉంటాయని అనుకుంటున్నాననీ ఒక ఆర్యవైశ్యునికి అవకాశం ఇవ్వాలని కోరుకుంటునన్నారు.

